ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

వరంగల్
ఉమ్మడి జిల్లా

గురువారం 1 మే 2025



సరస్వతీ పుష్కరాల ప్రారంభోత్సవానికి సీఎం రాక!

- హాజరవనున్న నలుగురు మంత్రులు, పలువురు స్వామీజీలు
- ఈనెల15నుంచి కాళేశ్వరంలో సంరంభం



మహదేవపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మూడు రాష్ట్రాల సరిహద్దులో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు సరస్వతీ పుష్కరాలు జరగనున్నాయి. రాష్ట్రంలో సరస్వతీ పుష్కరాలు జరిగే ఏకైక ప్రాంతం కావడంతో ఇక్కడి పవిత్ర త్రివేణి సంగమం వద్ద పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో 15వతేదీన జరిగే ప్రారంభ కార్యక్రమాలు, పూజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నలుగురు మంత్రులతో పాటు పలువురు స్వామీజీలు హాజరుకానున్నట్టు సమాచారం. దీనిపై త్వరలోనే ఓ స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు.

ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి

పదోతరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు
అభినందనలు తెలిపిన చైర్మన్ వరదారెడ్డి

6

వేసవిలో మూత్రపిండాల ఆరోగ్యంపై..



నేడు 'ఆంధ్రజ్యోతి' ఫోన్ ఇన్

సంప్రదించాల్సిన సమయం :
ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు

ఫోన్ నెంబరు:
70938 47967

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : వేసవి సమయంలో చాలామంది శరీరంలో నీటి శాతం తగ్గుదల (డీ హైడ్రేషన్)తో బాధపడుతుంటారు. ప్రస్తుతం ఎండవేడిమి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. చాలామందిలో మూత్రపిండాలకు రక్త ప్రసరణ తగ్గుతుండటం కనిపిస్తుండగా.. ఇది మూత్రపిండాలు పాక్షికంగా గానీ, పూర్తిగా గానీ క్షీణించడానికి దారితీస్తుంది. ప్రధానంగా కిడ్నీలో రాళ్లు, మూత్ర నాళాల శ్లేష్మ పొరల్లో ఇన్ఫెక్షన్లు లాంటివి సంభవిస్తాయి. ఈ క్రమంలో ఎండల వేళ మూత్రపిండాల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకునేందుకు 'ఆంధ్రజ్యోతి' గురువారం కేఎంసీ, ఎంజీఎం యూరాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భైరం రణధీర్‌తో ఫోన్‌ఇన్ నిర్వహిస్తోంది. ప్రజలు ఈ ఫోన్‌ఇన్ ద్వారా డాక్టర్ రణధీర్‌ను సంప్రదించి వేసవిలో మూత్రపిండాల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఇతరత్రా కిడ్నీ సమస్యల గురించి తెలుసుకోవచ్చు.



రాములోరి రథానికి స్వాగతం పలుకుతున్న భక్తులు

రాములోరి రథయాత్రకు ఘన స్వాగతం

డోర్నకల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో అయోధ్య నుంచి బయలు దేరిన శ్రీసీతారామ చంద్రస్వామి రథం బుధవారం డోర్నకల్‌కు చేరుకుంది. డోర్నకల్‌కు చేరుకున్న వెంటనే భక్తులు రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెయిన్‌రోడ్డు మీదుగా బయలు దేరగా.. మంగళహారతులు ఇచ్చి అడుగడుగునా జలాభిషేకం నిర్వహించారు. హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ఈ రథాన్ని మండలంలోని అన్ని గ్రామాలు, తండాల మీదుగా ప్రయాణించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఎస్‌ఆర్ విద్యార్థుల విజయభేరి

- ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు
- అభినందనలు తెలిసిన చైర్మన్ వరదారెడ్డి



దీక్షిత్ రెడ్డి | హాసిని | శివచరణ్ | శివప్రియ | మణివర్ధన్ రెడ్డి | శివ ప్రియ

హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో ఈ సారి కూడా జిల్లాలో, రాష్ట్రంలో ఎస్‌ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు సంచలనం సృష్టించారు. తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. మొత్తం 600 మార్కులకు గాను సక్కర శివప్రియ 586, డి.దీక్షితారెడ్డి 586, ఎం.మనస్విని 585, మణివర్ధన్ 584, శివచరణ్ 584, వి.హాసిని 584 మార్కులు సాధించారు. ఇప్పటివరకు 23మందిపైగా విద్యార్థులు 580 మార్కులు సాధించి రాష్ట్రంలో ఎస్‌ఆర్ విజయపతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణలో పెడుతూ ఒత్తిడి లేని వాతావరణంలో, క్రమశిక్షణ, సృజనాత్మతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. తమ విద్యాసంస్థల్లో పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్‌లో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి ఒక బృహత్తర మైన పద్ధతిలో ప్రైమ్ స్కూల్స్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామన్నారు. ఈ అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి ఎస్‌ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

మరోసారి సత్తాచాటిన తేజస్వి



హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో తేజస్వి పాఠశాల విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో విజయదుందుభి మోగించారు. 590 మార్కులతో మేకల శ్రీనిత్య ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం 600 మార్కులకు గాను ఎ.సాయిసిరి 586, పి.ఆహన్య, బి.గౌతమ్ క్రిస్ 584, జి.రిషిక, కె.శ్రీనిధి 583, అయేషా తబుసమ్, పి.హృతిక్ రెడ్డి 581, పి.శృతిక, జి.పవన్ విదేష్, డి.సబరీష్ 580 మార్కులు సాధించారు. 579 నుంచి 570 వరకు 46 మంది, 569 నుంచి 560 వరకు 44 మంది, 559 నుంచి 550 వరకు 50 మంది, 549 నుంచి 540 వరకు 61 మంది విద్యార్థులు తమ సత్తాచాటారు. 539 కంటే తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 251 మందితో నయీంనగర్, పోచమ్మకుంట, ప్రశాంత్ నగర్ బ్రాంచ్‌లలో జిల్లా స్థాయిలో అధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు పాఠశాల చైర్మన్ రేపూరి జెన్నారెడ్డి, పిల్లలమర్రి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ సంధ్య, జేపీ రావు, సహజ, రాజేందర్, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్

షైన్ విద్యార్థుల విజయదుందుభి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ ఫలితాలలో షైన్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని షైన్ కళాశాలలో బుధవారం ఎస్ఎస్‌సీ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్‌లు పి.రాజేంద్రకుమార్, మూగల రమ, ఐఐటీ కోఆర్డినేటర్ మూగల రమేష్, షైన్ ఎర్రగట్టుగుట్ట చైర్మన్ జె.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా బి.ఆదిత్య దిక్షిత్‌కు 588, జి.జ్ఞానదీప్ 580, పి.హాసిని, మణికంఠ, రింషా జైనబ్‌లకు 579, సాయిశ్రీ 578, మణిచందనకు 577, కార్తీక, త్రిషికాపటేల్ 576, సంప్రీత్ 575, రాజేష్‌కు 574, సాధించారు. 23మందికి 570కి పైగా, 53 మందికి 560కి పైగా 92 మందికి 550, 371 మందికి 500పైగా మార్కులు సాధించారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు జి.రాజ్‌కుమార్, పి.విశాల్, ప్రగతిరెడ్డి, కవితారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శివాని విద్యార్థులు

శివాని పాఠశాల విద్యార్థుల హవా

హనుమకొండ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి) : ఎస్ఎస్‌సీ ఫలితాల్లో హనుమకొండలోని శివాని ఉన్నత పాఠశాల, బేబీ సైనిక్ స్కూల్ విద్యార్థులు మరోసారి విజయదుందుభి మోగించారు. రుద్రోజు శ్రేష్ఠ 577, మర్త దివిజ 569, అద్దె శ్రీనిత్య 553, అంచురి మనస్వి 551, కుంట మనోజ్ 546, భూపతి ఆశ్వితారెడ్డి 545, మైన సహస్ర రాగశ్రీ 543, పెద్దిరెడ్డి మణిదీప్ రెడ్డి 539, వల్లాల ప్రణవ్ 539, అలువాలద దీవన్ కుమార్ 538 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ టి.స్వామి, డైరెక్టర్లు జి.సురేందర్ రెడ్డి, వి.చంద్రమోహన్, టి.రాజు ఎన్.రమేష్, ఎ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డితోపాటు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

త్రివేణి ప్రభంజనం

ఖమ్మం ఖానాపురం హవేలీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి. వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. 593, 590, 587, 586, 584, 583, 582, 581, 580మార్కులు సాధించారని తెలిపారు. 61మందికి 570 పైన, 200 మందికి 550కి, 680 మందికి 500లకు పైగా మార్కు లు సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ, నీట్, జేఎస్‌వో, ఎన్టీఎస్ఈ ఒలింపియాడ్ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా బోధన చేస్తున్నామన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ విజయాలు సాధించామన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని
400 అడుగులలో చేపట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను ప్రతీ లబ్ధి దారుడు 400 అడుగులలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ధర్మసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్మాణం చేపట్టిన మోడల్ హౌజ్‌ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే , గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేశారన్నారు. రూ. 175 కోట్లతో నియోజకవర్గంలో ఇళ్లను నిర్మాణం చేపట్టబోతున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న మూడు సంవత్సరాలలో 18 నుంచి 20లక్షల వరకు ఇళ్ల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ పేద వాడికి ఇల్లును మంజూరు చేసి పేద ప్రజల సొంత ఇంటి కళను నెరవేస్తుందన్నారు. ఈ సంవత్సరం జనవరి 26న ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదగా నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.. క్యాతంపల్లి గ్రామంలో 130 ఇండ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా, రైతు భరోసా మంజూరు అయ్యాయని తెలిపారు. అధికారులు చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడానికి సన్న వడ్లకు బోనస్ రూ.500 చెల్లిస్తుందన్నారు. అలాగే 25 లక్షల మంది రైతులకు యేడాదిలో 21వేల కోట్ల రుణామాఫీ చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, తహసీల్దార్ సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, మండల నాయకులు నాగరాజు, నర్సింహరెడ్డి, రమేష్ శరత్ , మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ధర్మసాగర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ప్రారంభిస్తున్న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

'భూ భారతి' పైలెట్ మండలంలో..
4,555 దరఖాస్తులు

500 అర్జీల పరిశీలన పూర్తి

ములుగు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి పోర్టల్ స్థానంలో భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందుకు గాను రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు మండలాలుగా ఎంపిక చేయగా.. వాటిలో ములుగు జిల్లా వెంకటాపూర్‌ను ప్రకటించింది. గతనెల 18న మంత్రులు సీతక్క, కొండా సురేఖతో కలిసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. మండలంలోని రైతులకు భూ సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు పెట్టుకోవాలని వారు సూచించారు. దీంతో అన్నదాతల నుంచి మంచి స్పందన లభించింది. బుధవారంతో దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యింది. మండల వ్యాప్తంగా 4,555 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. వీటిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పాత పాసుపుస్తకాలు తీసుకుని కొత్త పాసుపుస్తకాలు (తెలంగాణ) ఇవ్వాలంటూ 900 మంది రైతులు అర్జీ పెట్టుకున్నట్టు తెలిపారు. అందులో సూమారు 500దరఖాస్తులు పరిశీలించామన్నారు. 2014కు ముందు కొనుగోలు చేసి కొత్త పాసు పుస్తకాలు తీసుకునేందుకు మరో 900 దరఖాస్తులు, అసైన్డ్ భూమిని తమ పేర్లపై ఎక్కించాలంటూ సూమారుగా 700, విరాసత్ కింద దరఖాస్తు చేసుకున్న వారు 600 మంది, సర్వే నంబర్లు తప్పుగా నమోదు అయ్యాయంటూ 100 మంది రైతులు, పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పులు, తల్లిండండ్రుల పేర్లు తప్పుగా ఉన్నాయంటూ 200 మంది రైతులు, ధరణిలో అప్లై చేసుకున్న వారు 600 మంది రైతులు, అన్ని రకాల దరఖాస్తులు కలిపి సూమారు 250 దరఖాస్తులు వచ్చాయని మండల రెవెన్యూ అధికారులు తెలిపారు. గురువారం నుంచి 10మంది ఆర్ఐలు, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు ఆయా గ్రామాల రైతులకు నోటీసులు పంపి తదుపరి రోజు తమ తమ ఇళ్లకు వెళ్లి వారి ఎదుటే సమస్యలకు పరిష్కారం చూపుతారని, దరఖాస్తు పెట్టుకున్న రైతులు ఇళ్ల వద్ద అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలన్నారు.

వేసవి క్రీడా శిక్షణకు వేళాయె..

నేటి నుంచి జూన్ 6వరకు ప్రత్యేక శిబిరాలు

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మే 1వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. హనుమకొండ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో చేపట్టనున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో చేరడానికి 20 రోజులుగా విద్యార్థుల, చిన్నారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించగా, ఏప్రిల్ 28తో గడువు ముగిసింది. దీనికి నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 1700మందికి పైగా విద్యార్థులు పలు క్రీడాంశాలలో శిక్షణతీసుకునేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్‌కుమార్ వెల్లడించారు. డీఎస్ఏ ఆధ్వర్యంలో దాదాపు 37రోజులపాటు జేఎన్ క్రీడా మైదానం, జిల్లా పరిధిలోని వివిధ మండల కేంద్రాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించడానికి ఏర్పాట్లను పూర్తి చేసిందని చెబుతున్నారు.

కాగా, 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 14ఏళ్ల వయస్సు లోపు బాల బాలికలు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చు. ప్రతీ రోజు ఉదయం 6నుంచి 9గంటల వరకు సాయత్రం 4నుంచి 6గంటల వరకు అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ అందిస్తారు. దాదాపుగా 20 క్రీడాంశాలలో నిర్వహించనున్న శిబిరంలో అత్యధికంగా అథ్లెటిక్స్, క్రికెట్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, కబడ్డీ క్రీడలో పాల్గొనేందుకు చిన్నారులు ఆసక్తి కనబర్చుతున్నారు. కాగా, శిబిరాలను కలెక్టర్ ప్రావీణ్య గురువారం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

కార్మిక చట్టాలు.. కాగితాల్లోనే!

- వెట్టిచాకిరీకి గురవుతున్న శ్రమజీవులు
- అమలుకాని కనీస వేతనాలు
- పనిగంటలకు మించి విధులు

నేడు మేడే



హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : శ్రామిక ప్రజల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం మేడే. కార్మికులంతా అత్యంత ఉత్సాహంతో జరుపుకొనే దీక్షాదినం. ప్రపంచ కార్మికులంతా తమ హక్కుల కోసం పోరాటాలను ఉధృతం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి.. శ్రమ దోపిడీ నుంచి శాశ్వత విముక్తి కావాలన్న తమ ఆకాంక్షను, అంతిమ లక్ష్యాన్ని పునరుద్ఘాటించే రోజు. ఇందుకోసం ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలారు. వారి అసమాన త్యాగఫలంగా వచ్చిందే మేడే. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం. ప్రపంచ కార్మికులారా ఏకంకండీ అనే మార్క్స్, ఎంగెల్స్‌లు పిలుపునిచ్చారు. ఆ పిలుపునకు అనుగుణంగానే ఎన్నో దేశాల్లో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయి. మహత్తర అక్టోబరు విప్లవం ఫలితంగా తొలిసోషలిస్టు సమాజం ఏర్పడింది. ఆ తర్వాత అనేక దేశాలలో సోషలిస్టు విప్లవాలు, జాతీయ విముక్తి పోరాటాలు విజయవంతమయ్యాయి. కానీ ఇటీవల సోషలిజానికి తీవ్రమైన ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. కార్మికుల శ్రమ శక్తిని దోచుకోవడం ఎక్కువైంది. కార్మికులు, ఇతర శ్రామికులపై ఉక్కుపాదాన్ని మోపుతున్నారు. సంఘటిత.. అసంఘటిత రంగాల శ్రామికుల మొదలు.. మానసిక శ్రమ చేసే ఐటీ రంగ ఉద్యోగుల వరకు అందరికీ నేడు పని గంటల సమస్య ఏర్పడింది. కార్మికుల సంక్షేమానికి తెచ్చిన చట్టాలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. 1923లో మొదటి సారి భారత దేశంలో మేడేను పాటించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటంతో అప్పటి నుంచి కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటి నుంచి మేడేను పాటిస్తున్నారు.

అన్నిరంగాల్లో శ్రమదోపిడీ..

అన్ని రంగాల్లో శ్రమ దోపిడీ కొనసాగుతూనే ఉంది. వ్యవసాయ, పారిశ్రామిక, విద్య, వైద్య తదితర రంగాల్లో కూలీలు, శ్రామికులు, ఉద్యోగులు వెట్టిచాకిరీ చేస్తున్నారు. కార్మిక చట్టాలున్నా అవి పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ప్రైవేటు రంగ సంస్థల్లో కార్మికులు, ఉద్యోగులతో నిర్దేశిత పని గంటలకు మించి పని చేస్తున్నారు. ముఖ్యంగా ఐటీ రంగంలో ఎంతో మంది ఆడపిల్లలు, యువకులు పని చేస్తున్నారు. అసంఘటి రంగంలో ఈ శ్రమదోపిడీ మరీ ఎక్కువగా ఉంది. ఇటీవల ప్రభుత్వ కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోనూ కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. ఉదాహరణకు ఇంటర్మీడియట్ వ్యవస్థలో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికం. ప్రభుత్వ రంగంలో పని చేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోతోంది. విద్యా, వైద్య రంగాల్లో ప్రైవేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతోంది. వెనకటి స్కూళ్లు 10 నుంచి 14 గంటల వరకు పని చేసేవి. పిల్లలను ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు టీచర్లతో అడ్డగోలుగా పని చేయించుకుంటున్నాయి. ఇచ్చేది తక్కువ జీతమే అయినా 12 గంటలకు మించి పని చేయించుకుంటున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అసంఘటిత కార్మికులూ శ్రమదోపిడీని ఎదుర్కొంటున్నారు. కార్మికశాఖ అధికారులు దృష్టి పెట్టకపోవడంతో పరిశ్రమల యజమానులు కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. చిన్న, మధ్య, భారీ తరహా పరిశ్రమలన్నిటిలో కార్మికులు నిర్ణీత పని గంటలకన్నా ఎక్కువ సమయం విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఇటుకబట్టి కార్మికుల పరిస్థితి మరీ దయనీయం. వారు ఎండా, వానల్లో తడుస్తూ శ్రమిస్తున్నా వారికి ఇటుకబట్టీల యజమానులు తక్కువ కూలి ఇస్తున్నారు. ఇదేంటని అడిగితే మరుసటి రోజు పనిలోకి రానివ్వడం లేదు. ముఖ్యంగా ఇటుకబట్టీల్లో చిన్నపిల్లలతో పని చేయించడం మరీ దారుణం. ఒక పక్క బాలకార్మికాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం పదే పదే చెబుతున్నా ఇటుకబట్టీల్లో ఇందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది.

దీనస్థితిలో వలస కార్మికులు

వలస కార్మికుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. పొట్టకూటి కోసం కుటుంబాలతో సహా ఉపాధి వెతుక్కుంటూ వచ్చిన వారికి పని దొరకడమే గగనమౌతున్న సమయంలో దొరికిన చోట వారు పని చేస్తుండగా.. ఇదే అదనుగా యజమానులు వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. తమ స్వస్థలాలకు తిరిగి వెంటనే వెళ్లలేనివీరు పని స్థలాల్లోనే తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేసుకొని కూలీలుగా పని చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులే వీరిలో ఎక్కువ. ఎక్కడ భవన నిర్మాణాలు జరుగుతున్నా అక్కడికి వెళ్లి రోజువారీ కూలీలుగా చేరి రోజంతా చెమటోడుస్తున్నా వారికి చేతికివచ్చే కూలీ తక్కువే. నిర్మాణంలో ఉన్న భవనాల్లోనే టార్పాలిన్లు, ప్లాస్టిక్ రేకులతో తాత్కాలిక షెడ్లను వేసుకొని అందులోనే ఉంటూ రోజంతా శ్రమిస్తున్నారు. కూలీలకు పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించే విషయంలో కార్మిక శాఖ అధికారులు బిల్డర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

ఉపాధి హామీలో..

ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల పరిమాణం తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం శ్రమదోపిడీకి పాల్పడుతోంది. కూలీల దినసరి వేతనాన్ని పెంచుతున్నట్టు ప్రకటించినా వాస్తవానికి ఆ మేరకు అమలు కావడం లేదు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కార్మిక చట్టాల ప్రకారం రోజుకు సగటున రూ.300పైగా చెల్లించామని కేంద్రం చెబుతోంది. కానీ వాస్తవానికి సగటున రూ.271మాత్రమే కూలీలకు దక్కింది. తాజాగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉపాధి హామీ కూలీల రోజువారి వేతనాన్ని రూ.300 నుంచి రూ.307కు పెంచింది. ఈ నిర్ణయంతో ఒరిగేదేమీ లేదని కార్మిక సంఘాలు పెదవి విరుస్తున్నాయి. పేదలైన కూలీలకు మేలు జరగాలంటే పని రేటు పెంచి పని పరిమాణాన్ని తగ్గించాలని పేర్కొంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 15,27,523 మంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్నారు. వీరిలో హనుమకొండ జిల్లాలో 1,70,063, వరంగల్ జిల్లాలో 2,39,504, జనగామ జిల్లాలో 2,31,313 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2,41,166 మంది, మహబూబాబాద్ జిల్లాలో 4,63,513 మంది, ములుగు జిల్లాలో 1,81,946 మంది కూలీలు ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. వీరికి శ్రమకు దగ్గ ఫలితం దక్కడం లేదు. పని స్థలాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ పని చేయాల్సి వస్తోంది.

పరిశ్రమల్లో కార్మికులు..

ఉమ్మడి జిల్లాలో మధ్య, భారీ తరహా పరిశ్రమలు, చిన్న సూక్ష్మతరహా పారిశ్రామిక యూనిట్లలతో మొత్తం 1,95,208 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో భారీ, మధ్య తరహా పరిశ్రమల్లో 13,146 మంది పని చేస్తున్నారు. చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల్లో 1,82,062 మంది విధులు నిర్వహిస్తున్నారు. భారీ మధ్య తరహా పరిశ్రమల్లో హనుమకొండ జిల్లాలో 6,342 మంది, వరంగల్ జిల్లాలో 3,214 మంది, జనగామ జిల్లాలో 1,227 మంది, మహబూబాబాద్ జిల్లాలో 1,350 మంది, ములుగు జిల్లాలో 145 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 868 మంది పని చేస్తున్నారు. అలాగే చిన్న, సూక్ష్మతరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమల్లో హనుమకొండ జిల్లాలో 81,542 మంది, వరంగల్ జిల్లాలో 24,702 మంది, జనగామ జిల్లాలో 21,620 మంది, మహబూబాబాద్ జిల్లాలో 19,356 మంది, ములుగు జిల్లాలో 4762 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 19,356మంది పని చేస్తున్నారు. సంఘటిత రంగంలో పని చేస్తున్నా వీరు కూడా శ్రమదోపిడీకి గురవుతున్నారు. శ్రమకు తగ్గ వేతనం లభించడం లేదు. పని గంటలు కూడా ఎక్కువే. కార్మికశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేసి కార్మికుల పనిస్థితిగతులను, వారికి చెల్లిస్తున్న వేతనాల గురించి ఆరా తీయాల్సి ఉన్నా అలాంటిదేమీ కనిపించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



పది ఫలితాల్లో తీన్‌మార్

- జిల్లాలో 98.81% శాతం ఉత్తీర్ణత
- కొనసాగిన బాలికల హవా
- ప్రభుత్వ పాఠశాలల్లో ఫలించిన ప్రత్యేక శ్రద్ధ
- రాష్ట్రంలో మూడో స్థానం కైవసం

జనగామ కల్చరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి ఫలితాల్లో జనగామ జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించింది. 98.81% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి ఫలితాలు బుధవారం విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా 127 పాఠశాలల నుంచి 6,234 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరు కాగా 6,160 మంది ఉత్తీర్ణులయ్యారు. 2023-24 విద్యా సంవత్సరంలో 98.16% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచిన జనగామ జిల్లా 2024-25 సంవత్సరంలో 98.81 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో మూడో స్థానం కైవసం చేసుకుంది.

బాలికల హవా ...

టెన్త్ ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. జిల్లావ్యాప్తంగా 2,996 మంది బాలురు, 3,238 మంది బాలికలు పరీక్షలు రాయగా 2,948 మందితో బాలురు 98.40% ఉత్తీర్ణత సాధించగా, 3,212 మందితో బాలికలు 99.20% ఉత్తీర్ణత సాధించి ఫలితాల్లో పైచేయి సాధించారు. ప్రైవేటు కంటే రెసిడెన్షియల్ పాఠశాలలు అధిక ఉత్తీర్ణత సాధించాయి.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

విద్యార్థులపై ఈసారి విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ కనబరిచింది. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించింది. అందుకు 'లక్ష్య' మొదలగు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేసింది. ప్రైవేటుకు దీటుగా వారం, నెల పరీక్షలు, రౌండ్ టెస్టులతో పాటు పూర్తి సిలబస్‌తో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు..

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జడ్పీహెచ్‌ఎస్‌లో 53 విద్యార్థులకు గాను 52 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలకు చెందిన అవదూత దీక్షిత 600 మార్కులకు 575, ఎస్.వెంకటేశ్ (562), కే ఐశ్వర్య (550) మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం తాటోజు శ్రీనివాసులు తెలిపారు. జనగామలోని మైనారిటీ బాలుర గురుకులంలో 100% ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన ఎండీ ఫిరోజ్ (564), కే హర్షవర్ధన్ (563), ఎండీ జమీల్ (558), టీ వర్షిత్ (553), చందు (549) మార్కులు సాధించారు. జిల్లా లోని ఐదు జ్యోతిబాపూలే బీసీ గురుకులాల్లో 580 అత్యుత్తమ మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

మేనేజ్‌మెంట్ వారీగా ఉత్తీర్ణత శాతం

మేనేజ్‌మెంట్	ఉత్తీర్ణత శాతం
ఎయిడెడ్	93.02
ఆశ్రమ్	98.97
బీసీ వెల్ఫేర్	100
ప్రభుత్వ	98.79
కేజీబీవీ	99.06
మోడల్	98.98
ప్రైవేటు	99.27
గురుకులాలు	100
మైనారిటీ	100
సోషల్ వెల్ఫేర్	99.32
వెల్ఫేర్ రెసిడెన్షియల్	99.34
జడ్పీహెచ్‌ఎస్	98.10

మండలాల వారీగా ఉత్తీర్ణతా శాతం

మండలం	ఉత్తీర్ణత శాతం
బచ్చన్నపేట	98.56
చిల్పూరు	99.66
దేవరుప్పుల	99.61
స్టేషన్‌ఘన్‌పూర్	98.88
జనగామ	98.56
కొడకండ్ల	99.72
లింగాలఘణపురం	99.40
నర్మెట	99.46
పాలకుర్తి	98.20
రఘునాథపల్లి	98.54
తరిగొప్పుల	100
జఫర్‌గఢ్	98.56



అవదూత దీక్షిత (జడ్పీహెచ్‌ఎస్, ధర్మకంచ)



ఎం.డి. ఫిరోజ్ (మైనారిటీ గురుకులం, జనగామ)

'పది'లమైన ఫలితాలు

- ఫలించిన విజయోస్తు లేఖ
- కలెక్టర్

జనగామ కల్చరల్ (ఆంధ్రజ్యోతి) : టెన్త్ ఫలితాల్లో జనగామ రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా యంత్రాంగం 'విజయోస్తు' కార్యక్రమంతో పక్కా ప్రణాళికతో ముందుకెళ్లిందని కలెక్టర్ గుర్తు చేశారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు జిల్లా విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు బాగా కృషి చేశారన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రతీ ఆదేశాన్ని పక్కాగా అమలు చేశారన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించారన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే విజయోస్తు కార్యక్రమాన్ని రూపొందించి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు.

కలెక్టర్‌ను కలిసిన విద్యాశాఖ అధికారులు

పది ఫలితాలలో రాష్ట్రంలో జనగామ జిల్లాకు మూడవ స్థానం రావడంతో డీఈవో ఎం.రమేశ్‌తో పాటు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కలెక్టర్ ను కలిసి స్వీట్లు తినిపించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. మే 2న విజయోస్తు సంబరాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



కలెక్టర్‌కు స్వీటు తినిపిస్తున్న డీఈవో ఎం.రమేశ్, ఉపాధ్యాయులు

పంట కొనుగోళ్లను వేగవంతం చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అధికారులు

జనగామ రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): యాసంగి పంట కొనుగోళ్లను వేగవంతం చేయాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై బుధవారం మంత్రి కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోళ్లు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లర్లు నిబంధనలు పాటించేలా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో డీసీఎస్‌వో సరస్వతి, సీఎస్ డీఎం హతీరాం, డీఆర్‌డీవో వసంత, డీఏవో రామారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు బసవేశ్వరుడు కృషి

సమాజంలోని మూఢ నమ్మకాలను పారదోలి కుల, మత, వర్ణ రహిత సమసమాజ నిర్మాణానికి బసవేశ్వర ఎంతో కృషి చేశారని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మహాత్మా బసవేశ్వరుడి జయంతిని జనగామ కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. బసవేశ్వరుడి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంక్షేమ జిల్లా అధికారి రవీందర్, డీఎస్సీడీవో విక్రమ్, సంబంధిత అధికారులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- పల్లగుట్టలో రూ 1.19కోట్లతో సీసీ రోడ్లు ప్రారంభం



పల్లగుట్టలో సీసీ రోడ్ల నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిలుపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని పల్లగుట్ట, దాని పరిధిలోని వడ్డెరగూడెం, సయ్యద్ హుస్సేన్‌పల్లిలో రూ 1. 19 కోట్ల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే 25 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. సన్న రకం ధాన్యం పండించిన రైతులకు బోనస్‌ను చెల్లించడమే కాకుండా రేషన్‌షాపుల ద్వారా నిరుపేదలకు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. త్వరలో పొలాలకు వెళ్లే మార్గంలో కల్వర్టు నిర్మాణంతో పాటు, గ్రామాభివృద్ధి కోసం మరో రూ. కోటీ నిధులను మంజూరు చేస్తానని ప్రకటించారు. అనంతరం బస్టాండ్ వద్ద గ్రామదేవత, మల్కాపూర్‌లో దుర్గామాత ఆలయ ప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో చిలుపూర్ దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ పీ శ్రీధర్‌రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజుగౌడ్, ఏఎంసీ చైర్‌పర్సన్ లావణ్య శిరీష్‌రెడ్డి, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో శంకర్, ఎంపీవో మధుసూదన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జీ సురేశ్, బీ బాలరాజు, పీ రంజిత్‌రెడ్డి, ఈ మల్లారెడ్డి, రంగు రమేష్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ డైరెక్టర్‌గా పర్శ సిద్ధేశ్



మార్కెట్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సిద్ధేశ్

జనగామ రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్ర జ్యోతి): జనగామ ఏఎంసీ డైరెక్టర్‌గా పర్శ సిద్ధేశ్ బుధవారం మార్కెట్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల మార్కెట్ డైరెక్టర్ గాదె రమేశ్ మృతి చెందడంతో ఆయన స్థానంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు సిద్ధేశ్‌ను డైరెక్టర్‌గా నియమించామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మారుజోడు రాంబాబు, నాయకులు లింగాల జగదీశ్, చంద్రరెడ్డి, కొల్లూరి నర్సింహులు, బొల్లం శారద తదితరులు పాల్గొన్నారు.

పురాతన విగ్రహం లభ్యం



లభ్యమైన మల్లికార్జునస్వామి పురాతన విగ్రహం

జనగామ రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పురాతన మల్లికార్జునస్వామి విగ్రహం బుధవారం మండలంలో లభ్యమైంది. మండలంలోని శామీర్‌పేట గ్రామంలో రైతు ఆవునూరి మల్లారెడ్డి పొలంలో ఉపాధి పనులు చేస్తుండగా మల్లికార్జునస్వామి విగ్రహం బయల్పడింది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పూజలు నిర్వహించారు. పురావస్తు శాఖ అధికారులకు గ్రామస్థులు సమాచారం అందించారు. అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మేకను పట్టుకునేందుకు పరుగెత్తుకెళ్లి..

- బావిలో పడి ఇంటర్ విద్యార్థి మృతి
- బంధువుల ఇంటికి వచ్చి మృత్యువాత



అభిలాష్ (ఫైల్)

జఫర్‌గఢ్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మేకను పట్టుకునేందుకు పరుగెత్తుకెళ్లి ప్రమాదవశాత్తూ బావిలో పడి ఇంటర్ విద్యార్థి జాటోత్ అభిలాష్ (16) మృతి చెందాడు. ఈ విషాద ఘటన జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం రేగడితండా జీపీ పరిధిలోని టీబీ తండాలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై రాంచరణ్ నాయక్, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని దుర్గ్యానాయక్ తండాకు చెందిన జాటోత్ నాగరాజు - పూర్ణ దంపతులు హనమకొండ రెడ్డికాలనీలో ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు. వారికి కుమారుడు అభిలాష్, కుమార్తె అర్చన ఉన్నారు. నాగరాజు 8 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. పూర్ణ కూలి పని చేసుకుంటూ పిల్లలను చదివిస్తుంది. టీబీ తండాలో దుర్గమ్మ ఉత్సవాల నేపథ్యంలో పూర్ణ మంగళవారం తన పిల్లలతో కలిసి తన చెల్లెలు అనిత, మరిది రాజు ఇంటికి వచ్చింది. ఇంటి ముందు కట్టేసిన మేక సాయంత్రం తాడు తెంపుకుని చెలకల్లోకి పరుగెత్తింది. మేకను పట్టుకునేందుకు అభిలాష్, తండాకు చెందిన మరో బాలుడు అఖిల్ వెళ్లారు. అభిలాష్ మేకను పట్టుకునేందుకు వెళ్లి గమనించకుండా బావిలో పడిపోయాడు. ఈ విషయాన్ని అఖిల్ వెళ్లి కుటుంబీకులకు చెప్పాడు. వారు వచ్చేసరికి ఈత రాని అభిలాష్ నీట మునిగి చనిపోయాడు. ఎస్‌ఐ బాలుడి శవాన్ని వెలికి తీయించారు. అభిలాష్ తల్లి పూర్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అభిలాష్ యాదాద్రి భువనగిరి జిల్లాలో యావాపూర్‌లోని యువ డిఫెన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ (ఎంపీసీ)చదువుతున్నాడు. ఇటీవల ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించాడు. పండుగ ఉత్సవాల్లో సంతోషంగా గడుపుతామని వచ్చిన బాలుడు ఇలా అకాల మృత్యువాత పడడం గిరిజనుల హృదయాలను కలిచి వేసింది. గతంలో భర్త, చేతికందే సమయంలో ఇప్పుడు కుమారుడి మృతితో తల్లి పూర్ణ, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త

పాలకుర్తి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త అని సోమనాథ కళాపీఠం వ్యవస్థాపకుడు రాపోలు సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఆధ్వర్యంలో బసవేశ్వరుడు జయంతి నిర్వహించారు. బసవేశ్వరుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈనాటి పార్లమెంట్ వ్యవస్థకు మూల పురుషుడు బసవేశ్వరుడేనని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మారగం లక్ష్మీనారాయణ, ఆలయ అధికారి వెంకటయ్య, అర్చకులు లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, ఓంప్రకాష్, మధుసూదన్, సింగ నాగరాజు ఉన్నారు.



పాలకుర్తిలో బసవేశ్వరుడు విగ్రహానికి పూలమాల వేస్తున్న కవులు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే పరిశీలన



సీఎం తండాలో సర్వేను పరిశీలిస్తున్న పింకేష్‌కుమార్

కొడకండ్ల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీఎం తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బుధవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాసంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని పరిశీలించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో చేయాల్సిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా, ఉపాధిహామీ ఉద్యోగులు ఆయనకు 4 నెలల జీతాలు త్వరగా ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగశేషాద్రిసూరి తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు

- స్టేషన్ ఘన్‌పూర్‌లో 98 శాతం పాస్
- 8 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత

స్టేషన్ ఘన్‌పూర్ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో 965 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 955 మంది(98,33 శాతం) ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో జీ కొమురయ్య తెలిపారు. వారిలో బాలురు 479 మందికి 471 మంది (98.33 శాతం), బాలికలు 486 మందికి 484 మంది (99.59 శాతం) పాసయ్యారు. మండలంలో 4 హైస్కూళ్లు, 2 జ్యోతిబా పూలే గురుకులాలు, ఎస్టీ, మైనారిటీ బాలికల గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయి. జ్యోతిబా పూలే బాలికల గురుకులం విద్యార్థిని పి.హాసిని, సెయింట్ మేరీస్ విద్యార్థి ఆర్.తేజస్వి 575, షేక్ జైనాబ్ 574, ఘన్‌పూర్ బాలికల హైస్కూల్ విద్యార్థిని నందీశ్వరి 570 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు.


ఆర్ తేజస్విని 575 మార్కులు)


జైనాబ్ 574 మార్కులు


ఎస్.వర్షిత్


ఎస్.కిరణ్మయి

రఘునాథపల్లిలో ..

రఘునాథపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 405 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా, 398 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల కేంద్రంలోని సెయింట్ అల్ఫాన్సెస్ పాఠశాల కోడూరు గ్రామ విద్యార్థి ఎస్.వర్షిత్ 558 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ఖిలాషాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎస్.కిరణ్మయి 547 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.

జఫర్‌గడ్‌లో 98.56 శాతం ఉత్తీర్ణత

జఫర్‌గడ్ (ఆంధ్రజ్యోతి) : మండలంలో 98.56 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఆదర్శ, గురుకులం, కేజీబీవీతో పాటు మొత్తం 10 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మొత్తం 418 మంది బాలబాలికలు పరీక్షలు రాయగా అందులో 412 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 247 మంది బాలికలు, 165 మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాల, బాలికల గురుకులం, కేజీబీవీ, తమ్మడపల్లి(జి), తిడుగు జడ్పీ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. కాగా, మండల కేంద్రంలోని బాలికల గురుకులానికి చెందిన పి.హేమ 571 మార్కులను సాధించి మండల స్థాయి టాపర్‌గా నిలిచింది. అలాగే తమ్మడపల్లి(జి) విద్యార్థిని చిలువేరు మౌనశ్రీ 567, హిమ్మత్‌నగర్ హైస్కూల్ విద్యార్థిని ఎర్ర అర్చన 566 మార్కులతో మండల స్థాయి ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఇంకా ఆదర్శ పాఠశాల విద్యార్థి అభినయశ్రీ 562, కూనూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని నితిక 561, కేజీబీవీ విద్యార్థి వైష్ణవి 560, జఫర్‌గడ్ హైస్కూల్‌కు చెందిన ఫాతిమా 556 మార్కులతో ప్రతిభను చాటారు.


పి.హేమ 571


మౌనశ్రీ 567


అర్చన 566

దేవరుప్పులలో 98.9 ఉత్తీర్ణత

దేవరుప్పుల (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పది ఫలితాల్లో 98.9శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 361 మంది విద్యార్థులకు గాను 195 మంది బాలురు, 166 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా కేవలం నలుగురు విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లోని తొమ్మిదింటిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. చిన్నమడూరు ఉన్నత పాఠశాలకు చెందిన గడ్డం కేజియా 546 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. కామారెడ్డిగూడెం ఉన్నత పాఠశాలకు చెందిన ఎం ఐశ్వర్య, ధర్మాపురం ఉన్నత పాఠశాలకు చెందిన వి. దినేష్ 543 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. ఎంఈవో కళావతి విజేతలు, ఉపాధ్యాయులకు అభినందించారు.


గడ్డం కేజియా

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

బచ్చన్నపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో విజయదుందుభి మోగించారు. ఆదర్శ పాఠశాల, కేజీబీవీతో కలుపుకుని మొత్తం 12 ఉన్నత పాఠశాలల్లోని తొమ్మిదింటిలో వంద శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. కేవలం పోచన్నపేటలో ఒకరు, బచ్చన్నపేటలో ఐదుగురు, ఆదర్శ పాఠశాలలో ఒకరు ఫెయిలయ్యారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి పడమటికేశ్వాపూర్ హైస్కూల్ విద్యార్థి బీ హర్షవర్ధన్ 548 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. ప్రైవేటు పాఠశాలల్లో బిషప్ తుమ్మబాలకు చెందిన స్పందన 555 మార్కులు సాధించింది. ఆదర్శ పాఠశాలకు చెందిన వైష్ణవి 546 ద్వితీయ, కొన్నె పాఠశాలకు చెందిన సుప్రియ 544 మార్కులతో తృతీయ స్థానం పొందారు. బీ కావ్య (కట్కూరు) 528, బత్తిని సిరి (సాల్వాపూర్) 528 మార్కులు సాధించారు. టెన్త్‌లో వచ్చిన మార్కుల పట్ల ఎంఈవో వెంకటొరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో బిషప్ తుమ్మబాల, రామకృష్ణ విద్యాలయాలు వంద శాతం రిజల్ట్ నమోదు చేశాయి.


హర్షవర్ధన్ (548)


వైష్ణవి (546)


సుప్రియ (544)

తరిగొప్పులలో..

తరిగొప్పుల (ఆంధ్రజ్యోతి): మండలంలోని 3 ప్రభుత్వ ఉన్నత, ఒక ప్రైవేటు, ఒక కస్తూర్బా పాఠశాలలో చదివిన 113 మంది విద్యార్థులకు గాను 113 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో 100 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. మండల కేంద్రంలోని జేఎల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని బీ రవళి 554 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. జడ్పీ పాఠశాలకు చెందిన ఆలేటి అఖిల్ తేజ 543 మార్కులతో రెండు, కేజీబీవీకి చెందిన బానోత్ శ్రీలత 537 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈవో జానకి అభినందించారు.


బీ రవళి


ఏ అఖిల్ తేజ

నర్మెట టాపర్ సాయివంశీ

నర్మెట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని ఎనిమిదింటిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థి ఆరే సాయివంశీ 573/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. సాయివంశీని ఎంఈవో ఐలయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.


ఆరే సాయివంశీ

కొడకండ్లలో..

కొడకండ్ల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో మొత్తం 359 మంది టెన్త్ పరీక్షలకు హాజరవగా 358 మంది (99.7) శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో మండల కేంద్రంలోని టీజీఆర్ఎస్ గురుకులంలో 583 మార్కులతో నాగవైష్ణవి ప్రథమ స్థానం, 581 మార్కులతో జే శ్రీజ ద్వితీయ, 579 మార్కులతో పి.మోక్షజ్ఞ తృతీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 91 మందికి 90 మంది అనగా 98.9 శాతం ఉత్తీర్ణత సాధించారు. 569 మార్కులతో సాయికీర్తి ప్రథమస్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ భానుప్రసాద్ తెలిపారు. కొడకండ్లలో జడ్పీ పాఠశాలలో 568 మార్కులతో గులాం సాధిక్ ప్రథమస్థానంలో నిలిచాడని హెచ్ఎం గ్రేస్‌కేజియా రాణి తెలిపారు. మొండ్రాయిలోని ఎంజేపీ, జడ్పీఎస్ఎస్, కేజీబీవీలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.


నాగ వైష్ణవి (583)


తరుణి

పాలకుర్తిలో..

పాలకుర్తి (ఆంధ్రజ్యోతి) : మండలంలో పది విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాలకుర్తిలోని బాలికల గురుకులం విద్యార్థి మాదాసి తరుణి 573, వావిలాల ఉన్నత పాఠశాల విద్యార్థిని పాము శృతి 562, గూడూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీజ 564 మార్కులు సాధించారు. కేజీబీవీలో 97 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత


శ్రీజ

- హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు
- విజేతలను అభినందించిన ఎంఈవోలు, ప్రిన్సిపాళ్లు, ఎస్వోలు, హెచ్ఎంలు, టీచర్లు

సాధించగా, జి. శ్రీలక్ష్మి 544 మార్కులు సాధించింది. గూడూరులోని ఎస్టీ బాలికల గురుకులం విద్యార్థిని అంగోత్ తేజశ్రీ 557 మార్కులు సాధించింది.

లింగాలఘణపురం 99.4 శాతం ఉత్తీర్ణత

ప్రతిభను చాటిన మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థులు

లింగాలఘణపురం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో 334 మంది విద్యార్థులు పది పరీక్షకు హాజరు కాగా 332 మంది విద్యార్థులు 99.4 శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్‌కు చెందిన నర్సింగ రిషిత 566 మార్కులు సాధించి మండలంలో ప్రథమ, కేజీబీవీకి చెందిన శ్రీకారుణ్య 565తో ద్వితీయ స్థానంలో నిలిచారు. మండలంలో మోడల్, కేజీబీవీ, జడ్పీహెచ్ఎస్ జీడికల్, వనపర్తి, నవాబుపేట, కుందారం, నెల్లుట్ల, చీటూరు పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణతను సాధించాయి. విద్యార్థులను హెచ్ఎంలు, ఎస్వో అన్నపూర్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత అభినందించారు.


రిషిత


శ్రీకారుణ్య

జిల్లాలో మొదటి స్థానంలో తరిగొప్పుల

జనగామ కల్చరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : పది ఫలితాల్లో తరిగొప్పుల మండలం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. 98.20% ఉత్తీర్ణతతో పాలకుర్తి చివరి స్థానంలో నిలవగా జనగామ మండలం 98.56% ఉత్తీర్ణతతో 3వ స్థానంలో నిలిచింది. మేనేజ్‌మెంట్ వారిగా చూస్తే ప్రైవేటుకు దీటుగా రెసిడెన్షియల్ పాఠశాలలు సత్తా చాటాయి. ప్రైవేటు పాఠశాలలు 99.27 శాతం ఉత్తీర్ణత సాధించగా రెసిడెన్షియల్ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి.

దేవాలయం భూమిలో నిర్మాణాలు చేయవద్దు

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేయొద్దని గ్రామస్థులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఆలయం భూమిలో గతంలో జీపీ అవసరాల కోసం భవనం నిర్మించారన్నారు. ఆ భవనంలో మహిళా సంఘం సభ్యులు సమావేశాలు నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఆలయ భూమిలో ప్రహరీ నిర్మాణ పనులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి ఆలయ భూమి అన్యాక్రాంతం కాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రకాష్‌రెడ్డి, దామెర వేణు, ఎం సతీష్, గొడిశాల చంద్రమౌళి, గొడిశాల సంపత్, ఎల్ సాంబరాజు, కత్తుల బుచ్చయ్య, నిమ్మల సంపత్, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.


దేవాలయం భూమి హద్దులను చూపుతున్న గ్రామస్థులు

దరఖాస్తులను అందజేయాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసం కోసం లబ్ధిదారులు తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసిన పత్రాలతో కలుపుకుని మండల కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో మల్లికార్జున్ కోరారు. ఇంకా 400 మందికి పైగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుతో కూడిన ప్రింట్లను కార్యాలయంలో అందించలేదన్నారు. మే 3 వరకు అందించాలని సూచించారు.

హక్కులను కాలరాస్తున్న పాలకులు

రఘునాథపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను పాలకులు కార్పొరేట్ సంస్థల కోసం కాలరాస్తున్నాయని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం మండల కమిటీ సభ్యులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మే డే సందర్భంగా అన్ని గ్రామాల్లో సీపీఎం, సీఐటీయూ జెండాలను ఆవిష్కరించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడారి యాదగిరి, ద్యావర రమేష్, వీరస్వామి, శాడ వెంకటయ్య, ఉప్పలయ్య, రాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ హౌస్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభిస్తాం

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

చిలుపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణం గుంతలకే పరిమితం అన్న శీర్షికతో బుధవారం ఆంధ్రజ్యోతిలో మంగళవారం కథనం ప్రచురితమైంది. దీంతో కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆదేశాలతో హౌసింగ్ అధికారులు స్పందించారు. డీఈ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అధికారులు చిలుపూర్‌కు చేరుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మేస్త్రీల కొరత కారణంగా మోడల్ హౌస్ నిర్మాణం ఆలస్యమైందన్నారు. త్వరగా పనులు చేయిస్తామని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాతృనాయక్ హామీ ఇచ్చారు.

ఏఎంసీ సూపర్‌వైజర్ సరెండర్

జనగామ రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జనగామ ఏఎంసీ కార్యాలయంలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వి.నాగార్జునను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సరెండర్ చేసినట్లు ఏఎంసీ చైర్మన్ శివరాజ్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జునపై పలు ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపి రాష్ట్ర మార్కెటింగ్ కార్యాలయానికి అటాచ్ చేసినట్లు తెలిపారు.

పాముకాటుతో మహిళ మృతి

పాలకుర్తి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని టీఎస్‌కే తండాకు చెందిన భూక్య సక్కుబాయిని (56) వారం క్రితం పాము కాటు వేసింది. ఆమె చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సక్కుబాయి ఇంటి ముందు బయట చాప వేసుకొని నిద్రిస్తుంది. మధ్య రాత్రి కాలుకు పాము కాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హనమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమారులున్నారు.

గద్దెను కూల్చిన కాంగ్రెస్ నాయకులు

పాలకుర్తి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిర్మించిన సీపీఐ (ఎంఎల్) గద్దెను స్థానిక కాంగ్రెస్ నాయకులు కూల్చి వేశారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని మేడేను పురస్కరించుకొని కార్యదర్శి అనుమతితో అమరువీరుల స్మారక స్థూపాన్ని నిర్మించామన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు ఆటంకం కలుగకుండా డివైడర్ మధ్యలో స్మారక చిహ్నం దిమ్మె నిర్మించామని తెలిపారు. ఈ దిమ్మ కూల్చివేతపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్పందించాలని కోరారు. వెంటనే అమరవీరుల స్తూపాన్ని నిర్మించేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు జీడి సోమయ్య, తాళ్లపల్లి మల్లయ్య, కళింగరాజు, గాయాల బాబు, గ్యార రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాల పరిశీలన

బచ్చన్నపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాలో వచ్చిన వారి వివరాలను పరిశీలిస్తున్నట్టు ఎంపీడీవో మల్లికార్జున్ తెలిపారు. బుధవారం మండలంలోని ఆలీంపూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు వచ్చిన వారి వివరాలను సేకరించారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పట్టాదారు పాసు పుస్తకంలో ఉన్న వివరాలను నమోదు చేసుకుంటున్నట్లు వివరించారు. కార్యదర్శి రేవతి, మాజీ ఎంపీటీసీ మసూద్ తదితరులున్నారు.

ఇండ్ల ఎంపికల్లో అవకతవకలు

జనగామ రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని దండు ఎల్లయ్య ఆరోపించారు. మండలంలోని అడవికేశ్వపూర్‌కు చెందిన ఎల్లయ్య బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఏవో మన్సూరీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ 20 ఎకరాలు, స్వంత ఇల్లు ఉన్న వారికి కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఎంపిక చేశారన్నారు. ప్రభుత్వం విచారణ జరిపి అర్హులకు ఇండ్లు ఇవ్వాలని కోరారు.

కందకాన్ని పూడ్చివేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ వ్యక్తులు వారి ఫామ్‌హౌస్‌కు నల్లా కనెక్షన్ తీసుకోవడానికి బీటీ రోడ్డు పక్కన తీసిన కందకాన్ని పూడ్చి వేయాలని మండలంలోని మీదికొండ గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు బుధవారం కార్యదర్శి అశోక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులైన్‌కు, ప్రైవేట్ వ్యక్తులు నల్లా కనెక్షన్ తీసుకోవడానికి రోడ్డు పక్కన 400 మీటర్ల దూరం కందకం తీశారన్నారు. కందకం నుంచి తీసిన మట్టిన రోడ్డు పక్కన పోయడంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనదారులకు ఇబ్బందిగా మారిందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నాగరబోయిన యాదగిరి, నాయకులు పొన్న రంజిత్‌గౌడ్, సంజీవ, ఎదునూరి రాజు, రాంచంద్రం, జీడి కుమార్, జోగు రాజు, కిష్టయ్య, ఆకుల శివుడు, పొన్నం లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో ప్రైవేట్ విద్యా సంస్థల హవా


ప్రతిభ కనబరిచిన ఏకశిల పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో సెక్రటరీ, డైరెక్టర్, ఉపాధ్యాయులు


ప్రతిభ చాటిన సెయింట్ పాల్స్ విద్యార్థులతో ఉపాధ్యాయులు, యాజమాన్యం

జనగామ కల్చరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): టెన్త్ ఫలితాల్లో జనగామ జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థల హవా కొనసాగింది.

ఏకశిల పబ్లిక్ స్కూల్లో..

జనగామలోని ఏకశిల పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 600 మార్కులకు గాను వై. శృతి కీర్తన (585), వై.లిఖిత (585), ఎ.యశ్వంత్ (583), ఎం.సహస్ర (583), రైజియావల్సియా (581), బి.సాచేత్ (579), బి.సంజన (577), ఎం.సాయి ప్రణవి (577), వి.ఇషాంత్ (576), వి.దీక్షిత (575), కె.దీక్షిత (575) మార్కులు సాధించినట్లు పాఠశాల సెక్రటరీ సి.ఉపేందర్‌రెడ్డి, డైరెక్టర్ ఇందిర తెలిపారు.

సెయింట్ పాల్స్‌లో..

టెన్త్ ఫలితాల్లో జనగామలోని సెయింట్ పాల్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన సీహెచ్.వర్షిత (575) సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. 140 మంది విద్యార్థులలో 102 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు హెచ్ఎం మరియ జోసెఫ్ తెలిపారు.

సెయింట్ మేరీస్‌లో..

జనగామలోని సెయింట్ మేరీస్ విద్యార్థులు విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎం.మనోహర్ (578), టి.సుస్మిత (577), వి.సంజయ్ (575), జి.వర్ష (574), ఆర్.విశాలాక్షి (573) మార్కులు సాధించారు. పాఠశాలలో 91 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ జైమోసన్ థామస్ తెలిపారు.

ఆగాపే గుడ్ షెపర్డ్‌లో..

జనగామలోని ఆగాపే గుడ్ షెపర్డ్ విద్యార్థులు టి.ఆదిత్య(536) మొదటి స్థానంలో నిలవగా వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ కె.ఎం.జాన్, కరస్పాండెంట్ జయమణి జాన్ తెలిపారు.

శ్రీ అరబిందోలో..

జనగామలోని శ్రీ అరబిందో పాఠశాలకు చెందిన ఇ.మాధురి (579), కె.శ్రీవర్ష (574), ఎం.స్నేహప్రియ (572), బి.అశ్విత (568), జి.రాహిత్య (567) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఇ.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

గౌతమ్ మోడల్ స్కూల్‌లో..

జనగామలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. వారిలో ఎ.అక్షిత్(569), కె.శ్రీతేజ (565), జుబేరియా బేగం (559) మార్కులతో పాటు విద్యార్థులందరూ 550పైగా మార్కులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ మోతె సురేందర్‌రెడ్డి తెలిపారు.

బాలయేసులో..

దేవరుప్పుల (ఆంధ్రజ్యోతి): టెన్త్ ఫలితాల్లో బాలయేసు విద్యార్థులు జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచారు. పాఠశాలకు చెందిన కొత్తోజు అర్జున్ 579, యేల హరిత 571, మామిండ్ల స్పందన 570మార్కులు సాధించారు. 38 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. విజేతలకు ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మదన్‌మోహన్, మహేష్, కృష్ణ తదితరులు పాల్గొనారు.


శ్రీ అరబిందో విద్యార్థులు మాధురి, శ్రీవర్ష, స్నేహప్రియ

దేవరుప్పులలోని బాలయేసు విద్యార్థులు


కొత్తోజు అర్జున్ ఏల హరిత ఎం స్పందన


జనగామలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ..


ప్రతిభ కనబరిచిన ఆగాపే గుడ్‌షెపర్డ్ విద్యార్థులు


గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు